క్లుప్తంగా

అంతర్జాతీయ పైలెట్ దినోత్సవం



నెహ్రూసెంటర్: అత్యవసర సర్వీసులైన 108, 102, 1962లలో విధులు నిర్వహిస్తున్న పైలెట్ (డ్రైవర్లు) దినోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని సంబంధిత కార్యాలయంలో శుక్రవారం కేక్‌కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు జిల్లా ఎగ్జిక్యూటివ్ మేనేజర్ వద్ది హరీశ్, 108 సిబ్బంది, రఘు, వెంకన్న, హనుమంతు, అనిల్, రమాకాంత్, రఫీ, నాగరాజు, ఉపేందర్, వెంకన్న, రమణ, మధు తదితరులు పాల్గొన్నారు.

'మెపా' మండల అధ్యక్షుడిగా గంగరాజు



మహబూబాబాద్ రూరల్: ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(మెపా) మండల అధ్యక్షుడిగా అయోధ్య గ్రామానికి చెందిన కోల గంగరాజును నియమించామని సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డాక్టర్ కొత్తగట్టు శ్రీనివాస్, పులి దేవేందర్ శుక్రవారం తెలిపారు.

పచ్చిరొట్టతో పంటలకు బలం

మహబూబాబాద్ రూరల్: పచ్చిరొట్ట విత్తనాలు పంటలకు బలాన్ని ఇవ్వటంతోపాటు నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని పీఏసీఎస్ చైర్మన్ నాయిని రంజిత్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుండా రాజశేఖర్ అన్నారు. సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు శుక్రవారం పంపిణీ చేశారు. మండల వ్యవసాయం అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ మండలానికి 600 క్వింటాళ్ల జీలుగ, 150 క్వింటాళ్ల జనుము అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ తేళ్ళ శ్రీనివాస్, లూనావత్ అశోక్, పీఏసీఎస్ సీఈఓ ప్రమోద్, రైతులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో మండలం అభివృద్ధి

తొర్రూరు రూరల్: మంత్రి దయాకర్‌రావు సహకారంతో మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కర్కాల గ్రామంలో దుర్గామాత ఆలయ నిర్మాణానికి శుక్రవారం జెడ్పీఫ్లోర్ లీడర్ శంకుస్థాపన చేశారు కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, సర్పంచ్ సేగ్యం సురేఖ, ఎంపీటీసీ వల్లపు గోపమ్మ, కోఆప్షన్ సభ్యుడు అంకూస్, ఉప సర్పంచ్ పసులాది వెంకన్న, నాయకులు వల్లపు మల్లయ్య, రాజలింగం పాల్గొన్నారు.

సన్మానం

గార్ల: జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యులుగా నియమితులైన గార్లవాసి ఆర్ విమల్‌కుమార్ జైన్‌ను శుక్రవారం బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రరావు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ కట్ట సుధాకర్, రాష్ట్ర నాయకులు యాప సీతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి మెచ్చిన బాలుడు



పెద్దవంగర: మండల కేంద్రంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు ఎదురుగా కూర్చున్న కార్యకర్తలు, నాయకుల నడమ ఓ బాలుడు బీఆర్‌ఎస్ జెండా బుజాన పెట్టుకొని కన్పించాడు. గమనించిన మంత్రి వెంటనే బాలుడిని తన వద్దకు తీసుకొని జెండాను బుజానపెట్టుకున్న ఆ బాలుడిని తన బుజాల మీదకి ఎత్తుకొని ముద్దుపెట్టు కోవడం అందరిని ఆకర్షించింది. ఆ బాలుడి వివరాలపై ఆరా తీశాడు.

రైతు సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం

- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్



పంట నష్టపరిహారం చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

గూడూరు: సీఎం కేసీఆర్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన 590 మంది రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.38లక్షల నష్టపరిహారం చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకులు ఏనాడు రైతులను పట్టించుకోలేదన్నారు. గత కాంగ్రెస్ పాలనలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ లాంటి పథకంతో ప్రజల గుండెల్లో నిలిచారని, ఇప్పుడు సీఎం కేసీఆర్ ప్రజా సంక్షేమ పథకాలతో సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మీనారాయణ, ఏఈఓలు పున్నంచందర్, అన్వేష్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వేం వెంకటక్రిష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎంపీపీ బానోతు సుజాత, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, ఎంపీటీసీ కిషన్‌నాయక్, నూకల సురేందర్‌యాదవ్, కోఆప్షన్ ఎండి. రహీంపాష, వాంకుడోతు కతార్‌సింగ్, పెసరి శివ, జలగం సంపత్‌రావు, ఎంపీడీఓ రోజారాణి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం



మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

మహబూబాబాద్ అర్బన్: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో బీజేపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జూన్ ఒకటో తేదీ నుంచి 30 వరకు పార్లమెంట్, అంసెబ్లీ స్థాయిలో జనసంపర్క అభియాన్ కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వద్దిరాజు రామచంద్రర్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య, రాచకొండ కొమరయ్య,చీకటి మహేష్ గౌడ్, వల్లబు వెంకటేశ్వర్లు, పెద్దగాని సోమయ్య, లక్ష్మణ్ నాయక్, విమల్ కుమార్‌జైన్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

కొత్తగూడ: గ్రామస్థాయిలో పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర పాలసీ రీసెర్చ్ ఇన్‌చార్జ్ భుక్య రాజునాయక్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో సమస్యలపై స్పందించి ఉద్యమించాలని సూచించారు. సమావేశంలో గిరిజన మోర్చా వనబంధు రాష్ట్ర కన్వీనర్ నవీన్‌నాయక్, నాయకులు మునిందర్, మురళి, రవి, రామయ్య, రావోజీ, భిక్షపతి రాంనర్సయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

కురవి: వరిపంట పండించి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నల్లపు సుధాకర్, సీపీఎం మండల కార్యదర్శి మలేడి కోటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం సీరోలు మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. వెంటనే ప్రభుత్వం లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. కార్యక్రమంలో తగరం తిరుపతయ్య, చిన్న వెంకయ్య, కిషన్, వీరన్న, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

గౌడలు రాజకీయంగా ఎదగాలి

కేసముద్రం: గౌడ కులస్థులంతా ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని కౌండిన్య గౌడ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సంఘం 16వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి చీకటి వెంకట్రాంనర్సయ్య, కోశాధికారి అశోక్, చింతనూరి వెంకన్న, రడం వెంకన్న, వేలాద్రి, మోడెం రవిందర్‌గౌడ్, దూడయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

గూడూరు: ప్రజాసమస్యల పరిష్కారంతోపాటు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మానుకోట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని గోవిందాపురం, అప్పరాజ్‌పల్లి, చక్కతండా, గుండెంగ, గూడూరు గ్రామాల్లో ఇటీవల మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాల సభ్యులను శుక్రవారం ఆయన పరామర్శించి, ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకుడు మాధవపెద్ది రమేష్‌చందర్‌రెడ్డి, చిట్టి వెంకన్న, అర్రెం వీరస్వామి,కిషన్‌రెడ్డి, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

చిన్నగూడూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం మండలంలోని గుండంరాజుపల్లి గ్రామ పంచాయతీలో కార్యదర్శి శ్రీకాంత్‌కు సిబ్బంది వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కారోబార్ సత్యహరి, వాటర్‌మెన్ యాకూబ్, మంగమ్మ, ఉప్పలమ్మ ఉన్నారు.

పోడు సాగుదారులందరికీ పట్టాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న గౌని ఐలయ్య

నెహ్రూసెంటర్: రాష్ట్రంలో అనేక ఏళ్లుగా పోడుసాగు చేసుకుంటూ జీవనం సాగిస్తూ దరఖాస్తు చేసుకున్న పోడు సాగుదారులందరికీ పట్టాలు, హక్కుపత్రాలు ఇవ్వాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి పట్టాలు, హక్కులు పత్రాలు ఇవ్వాలన్నారు. 4లక్షలపైగా దరఖాస్తులు చేసుకుంటే లక్ష మందికే పట్టాలు ఇస్తామని కేసీఆర్ ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. ఈ సమావేశంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి రాంచంద్రయ్య, సహాయ కార్యదర్శి గుజ్జు దేవేందర్, ఎస్‌కె తాజ్‌పాష, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీశ్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షుడు మాదారపు నాగరాజు పాల్గొన్నారు.

వీఓఏల సమస్యలు పరిష్కరించాలి



గార్ల: నిరసన తెలుపుతున్న వీఓఏలు

గూడూరు: ప్రభుత్వం వీఓఏల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో చేపడుతున్న వీఓఏల దీక్షకు మద్దతు తెలిపాడు. కార్యక్రమంలో వీఓఏలు శ్రీలత, పురుషోత్తం, యాకయ్య, భారతి, వసంత, మౌనిక, శారద, సుజాత, నాయకులు శ్రీశైలం, అంకూస్, తిరుపతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: వీఓఏల సమ్మె శుక్రవారం నాటికి 40వ రోజుకు చేరిన సందర్భంగా వీఓఏలు నలభై రోజుల ఆకారంలో ముగ్గు వేసి నిరసన తెలిపారు. ఈసమ్మెను ఉద్దేశించి సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో వీఓఏల సంఘం జిల్లా కన్వీనర్ చింత మౌనిక, వినోద, ఉమ, అనిత, వీరలక్ష్మి, రమ, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

తొర్రూరు: బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. పట్టణంలోని సాయినగర్, చర్చిబజార్ ప్రాంతాలకు చెందిన అల్లం శ్యామ్, చిల్లా రోహిత్‌లు ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను శుక్రవారం మంత్రి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని హితవు పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ సోమేశ్వర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ అల్లం అర్జున్‌రాజు పాల్గొన్నారు.

లే అవుట్ లేకుండా ప్లాట్లు చేయొద్దు

మహబూబాబాద్: లే అవుట్ లేకుండా ప్లాట్లు చేసి విక్రయాలు చేస్తున్న రియల్టర్లపై క్రిమినల్ కేసులు పెడతామని మానుకోట మున్సిపాలిటీ టీపీఓ నవీన్ హెచ్చరించారు. మానుకోట మున్సిపాలిటీ పరిధిలోని 18వార్డులో సర్వే 134లో లే అవుట్ లేకుండా నాలుగు ఎకరాలలో ప్లాట్లు చేసి విక్రయాలు జరుపుతున్న వెంచర్‌లోని హద్దు రాళ్లను, మట్టి రోడ్లను ఇతరత్రా వాటిని మున్సిపల్ సిబ్బంది జేసీబీతో తొలగించారు. అనంతరం ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

30న ఉద్యోగ మేళా

గార్ల: డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మానుకోటలో ఈనెల 30వ తేదీన నిర్వహించే ఉద్యోగ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం సత్యనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మానుకోట లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉద్యోగ మేళ నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల నిరుద్యోగులు ఈనెల 28 సాయంత్రం 5 గంటల లోపు ఆన్‌లైన్‌లో పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

రాష్ట్రపతిని ఆహ్వానించకపోవడం విచారకరం



నిరసన తెలుపుతున్న నాయకులు

మహబూబాబాద్ రూరల్: నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ఆహ్వానించకపోవడం విచారకరమని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి గుగ్గిళ్ల పీరయ్య, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్ అన్నారు. ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యానాయక్ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం ముందు నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. 28వ తేదీన నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవానికి రాష్ట్రపతిచే ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ముల్లంగి ప్రతాపరెడ్డి, పట్టణ ఓబీసీ అధ్యక్షులు లింగాల వీరభద్రంగౌడ్, ఐఎన్టియూసీ జిల్లా అధ్యక్షులు వెన్నమల్ల వెంకటస్వామి, మండల ఓబీసీ అధ్యక్షులు ఐలయ్య, నాయకులు తేజావత్ శంకర్ నాయక్, మైనారిటీ నాయకులు ఖలీల్ పాషా, యాకుబ్ పాషా, పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



విద్యుత్ దీపాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మరిపెడ రూరల్: నూతనంగా ఏర్పాటు అయిన గిరిజనతండాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. శుక్రవారం బాల్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు జర్పుల కాలునాయక్, ఎంపీటీసీ అజ్మీర జిక్కినారాయణ, పీఏసీఎస్ డైరెక్టర్ బానోతు హరినాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పాప, జర్పుల లాలు, రమేష్, వెంకన్న, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ..

చిన్నగూడూరు: మండలంలోని ఉగ్గంపల్లి గ్రామానికి చెందిన మునిగేటి లాలయ్య(61) ఇటీవలే ఉగ్గంపల్లిలో బైక్ ఢీకొని గాయాలవడంతో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. శుక్రవారం ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఉగ్గంపల్లికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించాడు.

సంక్షిప్త సమాచారం

'కంటి వెలుగు' ప్రారంభం

గార్ల: మండలంలోని సత్యనారాయణపురం పంచాయతీలో కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ రాందాస్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీలత, వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అభినందనలు

నెల్లికుదురు: క్రీడలను ప్రోత్సహించేందుకు కేసీఆర్ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ నెల్లికుదురు మండల విజేతలకు ఎంపీడీఓ శేశాద్రి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ జిల్లా స్థాయి పోటీల్లో జిల్లా ప్రథమ స్థానం కైవసం చేసుకున్న నెల్లికుదురు కబడ్డీ క్రీడాకారులను స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీఓ పార్థసారథి, సూపరింటెండెంట్‌తో కలిసి అభినందించారు.

అన్నదానం

కేసముద్రం: మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సచ్చిదానంద స్వామిజీ పుట్టినరోజు సందర్భంగా దత్త భక్తుల ఆధ్వర్యంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి, కన్నా వేణు, డాక్టర్ చంద్రశేఖర్, కొప్పుల శంకర్, వంశీ, శ్రీను, వీరన్న, భాస్కర్ పాల్గొన్నారు.

వీఓఏలకు..

బయ్యారం: సమస్యల పరిష్కారం కోసం దీక్ష చేపట్టిన వీఓఏలకు సంఘీభావంగా రిటైర్డ్ ఎస్సై సంకు సత్తిరెడ్డి దంపతులు శుక్రవారం అన్నదానం నిర్వహించారు.

నివాళి

కురవి: మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధురాలు గంగరబోయిన చంద్రమ్మకు సీపీఐ జిల్లా నాయకులు శుక్రవారం అశ్రు నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కర్నం రాజన్న, నాయకులు సారయ్య, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

బయ్యారం: గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచాలని కోరుతూ తెలంగాణ ప్రగతిశీల వర్కర్స్ యూనియన్ (ఇఫ్టూ) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రాలు అందజేశారు. బయ్యారం, జగ్గుతండా పంచాయతీల్లో ఆయా పంచాయతీల పాలకవర్గాలకు వేతనాల పెంపుతోకూడిన వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సూర్యం, రేణుక, హేమలత, పద్మ, వీరన్న, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

సరుకుల అందజేత

గూడూరు: మండలంలోని చక్కతండా గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బానోతు మల్సూర్, బిక్కి కూతురు దివ్యను అదే గ్రామానికి చెందిన తల్లిదండ్రులను చిన్నతనంలోనే కోల్పోయిన నిరుపేద తేజావత్ వీరన్నతో ఇటీవల పెళ్లి జరిపించారు. శుక్రవారం పేద జంటకు సర్పంచ్ బానోతు మంగ బాలాజీనాయక్ రూ.5వేలతోపాటు సరుకులను అందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బానోత్ లింబా, నాయకులు పాల్గొన్నారు.

అజ్మీర్ దర్గాలో పూజలు

గూడూరు: మహబూబాబాద్ జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ ఖాసీం కుటుంబ సభ్యులు శుక్రవారం రాజస్థాన్ అజ్మీర్ జిల్లాలోని పవిత్ర పుణ్యక్షేత్రం అజ్మీర్ దర్గా ఖ్వాజా బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు బాబాకు చందన్ సమర్పించి పూజలు చేశారు.

క్రైం కార్నర్..

నల్లబెల్లం పట్టివేత

గూడూరు: మండలంలోని కొల్లాపూర్ గ్రామంలో ఒకరి ఇంట్లో అక్రమంగా నిల్వ ఉన్న నాటుసారా తయారీకి ఉపయోగించే 2 క్వింటాళ్ల నల్లబెల్లంతో పాటు 20కిలోల పటికను పట్టుకున్నట్లు ఎస్సై రాణాప్రతాప్ శుక్రవారం తెలిపారు. గ్రామానికి చెందిన బలుగురి అశోక్ ఇంట్లో సోదాచేశామన్నారు. అతని ఇంట్లో 200 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పటిక లభించిందన్నారు. వెంటనే అతన్ని విచారించగా, బయ్యారం మండలం ఉప్పలపాడుకు చెందిన బానోతు లింగన్న ఇంట్లో 6క్వింటాల నల్లబెల్లం, 30 కిలోల పటిక ఉన్నట్లు తెలిపాడు. వెంటనే అతని ఇంట్లో సోదా చేయగా నల్లబెల్లం, పటిక ఉందన్నారు. అతను జమాండ్లపల్లికి చెందిన మహేశ్‌తో కల్సి బీదర్ నుంచి ఈ బెల్లం పట్టుకొచ్చినట్లు అంగీకరించాడని తెలిపారు. కొల్లాపూర్‌కు చెందిన బలుగురి అశోక్, ఉప్పలపాడుకు చెందిన బానోతు లింగన్న, జమాండ్లపల్లికి చెందిన మహేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాణాప్రతాప్ తెలిపారు.

గుడుంబా స్థావరంపై దాడులు

గార్ల: మండలంలోని అంజనాపురం గ్రామంలో కాపుసారా స్థావరంపై పోలీసులు దాడి చేసి 15లీటర్ల కాపుసారా, 100 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, కాపుసారా విక్రయదారుడు గూగులోత్ రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై బానోత్ వెంకన్న శుక్రవారం తెలిపారు. మండలంలో అక్రమంగా కాపుసారా కాచినా, విక్రయిస్తున్న వారి పేర్లు నంబర్ 87126 56974సమాచారం ఇచ్చినట్లయితే వారిపేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్సై పేర్కొన్నారు. కానిస్టేబుళ్లు శ్రీను, రాము, తదితరులు పాల్గొన్నారు.

వరిగడ్డి దగ్ధం

మరిపెడ రూరల్: మరిపెడ మండలం ఉల్లెపల్లి రెవెన్యూ పరిధిలోని లూనావత్‌తండా గ్రామ పంచాయతీకి చెందిన రైతులు బానోతు రెడ్డి, బానోతు సరోజలు ఇటీవల వారి వ్యవసాయ క్షేత్రాల్లోని వరి పంట నూర్పిడి చేశారు. శుక్రవారం మడికట్టులో ఉన్న గడ్డికి గుర్తుతెలియన వ్యక్తి నిప్పు పెట్టడంతో గడ్డికి మంటలు వ్యాపించాయి. సమాచారం మేరకు మరిపెడ అగ్నిమాపక సిబ్బంది వచ్చి స్థానిక రైతులతో కలిసి మంటలను ఆర్పేశారు. మంటల్లో గడ్డితో పాటు వ్యవసాయ బోరుబావుల ప్లాస్టిక్ పైపులు, విద్యుత్ మోటార్ల సర్వీసు వైర్లు కాలిపోయాయని బాధిత రైతులు వాపోయారు.

ఇంట్లో చోరీ

తొర్రూరు రూరల్: మండలంలోని చీకటాయపాలెం గ్రామానికి చెందిన రాయిపెల్లి వెంకన్న, ధనమ్మ ఇంటికి తాళం వేసి భార్య ఉపాధి హామీ పనికి వెళ్లగా, గుర్తు తెలియని దుండగులు తాళం పగులగొట్టి దాచిన ధాన్యం డబ్బులు రూ.95వేలు ఎత్తుకెళ్లారు. బాధితులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై లింగారెడ్డి, కానిస్టేబుల్ పరమేష్‌లు గ్రామంలో విచారణ జరిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

నర్సింహులపేట: మండలంలోని పెద్దనాగారానికి చెందిన చలమల్ల రాము(34)అనే వ్యక్తి పురుగుల మందుతాగి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై మంగీలాల్ కథనం ప్రకారం.. రాము ఈనెల 23న ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ.. శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడికి భార్య మధులత, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పొలాల్లోకి దూసుకెళ్లిన కారు



మరిపెడ రూరల్: ముందు టైర్ పేలడంతో ఓ కారు అదుపు తప్పి రోడ్డు కింద మడికట్టులోకి దూసుకెళ్లిన సంఘటన బుర్హాన్‌పురం శివారు రైతు వేదిక సమీపంతో 365 జాతీయ రోడ్డుపై శుక్రవారం చోటు చేసుకుంది. కథనం ప్రకారం... మరిపెడ మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న కుటుంబ సభ్యులతో కలిసి తన ఇన్నోవా కారులో మిర్యాలగూడెంలోని తన సమీప బంధువుల వివాహ వేడుకకు వెళ్లి తిరికి స్వగ్రామానికి వస్తున్నాడు. ఈక్రమంలో మండలంలోని బుర్హాన్‌పురం గ్రామ రైతు వేదిక సమీపంలోకి రాగానే కారు ముందు టైరు ఒక్కసారిగి పేలింది. దీంతో కారు అదుపు తప్పి రోడ్డు కింద మడికట్టులోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో కారులో ఉన్న వారిలో ఎవరికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

క్రమబద్ధీకరణకు ఈ నెలాఖరు గడువు..

- 59జీఓలో 48మంది అర్హులు
- 2020 జూన్ 2వ తేదీలోపు ఇళ్లు నిర్మించుకున్న వారు దరఖాస్తు చేసుకోవాలి

మరిపెడ: ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. గతంలో 2014జూన్ 2వ తేదీలోపు ప్రభుత్వ భూముల్లో ఇళ్ల నిర్మించుకున్న వారు 59జీఓ నంబర్ కింద దరఖాస్తులు చేసుకోవాలని, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారు 58జీఓ నంబర్ కింద దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించగా పెద్దగా స్పందన రాలేదు. తాజాగా 2020 జూన్ 2వ తేదీలోపు కటాఫ్‌గా వెల్లడించడంతో మొదటి నుంచి ఇప్పటి వరకు జీఓ కింద 1394 దరఖాస్తులు రాగా అందులో 86 మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. జీఓ 59 కింద 318మంది మీసేవలో చేసుకున్నారు. అయితే ప్రస్తుతం 59జీఓ కింద 48మందిని అర్హులుగా అధికారులు గుర్తించారు. మిగతా వారి దరఖాస్తులు పరిశీలనలో ఉన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో అధికారులు క్రమబద్ధీకరించుకోవాలని కోరుతూ చేసిన ప్రయత్నంలో మరిపెడలో ఇప్పటి వరకు 15మంది ముందుకు వచ్చి ప్రభుత్వం విధించిన ఫైన్ చెల్లించారు. అందులో ఎనిమిది మందికి రిజిస్ట్రేషన్‌లు కూడా చేయించడం జరిగింది. 58జీఓ కింద దరఖాస్తులు చేసుకున్న వారికి 125గజాలు జాగ ఉంటే ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేయిండం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అంతకు మించి ఒక్క గజం ఎక్కువగా ఉన్న జీఓ 59కిందికి వస్తుందని చెప్పారు.

క్రమబద్ధీకరణతో లాభాలు..

ప్రభుత్వ భూమిలో ఇళ్లు నిర్మించుకొని అనుభవిస్తున్న వారు ప్రభుత్వానికి ఫైన్ చెల్లిస్తే తహసీల్దార్ స్వయంగా సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయిస్తారు. దీంతో క్రమబద్ధీకరణ తతంగం పూర్తవుతుంది. ఇక దానిపై లబ్ధిదారుడికి కొనుగోలు చేసే హక్కు పూర్తిగా కలిగి ఉంటాడు. అంతే కాకుండా ప్రభుత్వ తరహా బ్యాంక్‌లు కూడా ఇంటిపై రుణాలు ఇస్తాయి. గతంలో ప్రభుత్వ భూములలో ఇళ్లు నిర్మించుకుంటే అధికారులు ఎప్పుడు వచ్చి కూలగొడతారో అనే అనుమానం ఇక ఉండదు. స్వేచ్ఛగా అనుభవించే హక్కును కలిగి ఉంటారు.

ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి

ప్రభుత్వ స్థలంలో ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే ఈ నెలలోపు దరఖాస్తులు చేసుకోవాలి. క్రమబద్ధీకరించుకున్న వారికి ప్రభుత్వం నుంచి అందే సహాయం అందుతుంది. బ్యాంక్ నుంచి కూడా రుణాలు ఇప్పించడం జరుగుతుంది.

- పిల్లి రాంప్రసాద్, తహసీల్దార్, మరిపెడ

అంగడివేలం వాయిదా

తొర్రూరు: పట్టణంలో ప్రతీ మంగళవారం నిర్వహించే వారాంతపు సంత నిర్వహణ కోసం చేపట్టే అంగడివేలం వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, ఇన్‌చార్జ్ కమిషనర్ సింగారపు కుమార్ తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ రామచంద్రయ్య అధ్యక్షతన అంగడివేలం నిర్వహించారు. ఈవేలంలో పశువుల రహదారికి ఒకే ఒక టెండర్, గొర్రెలు, మేకల వేలంకు ఆరు సీల్ టెండర్లు రాగా నిర్ణీత ధర పలకలేదు. ప్రభుత్వ నిర్ణీత ధర రూ.48.50 లక్షలు కాగా టెండర్ దారులు కేవలం రూ.30లక్షలు మాత్రమే పాటడంతో అంగడి వేలం వాయిదా వేస్తున్నామని తెలిపారు. కలెక్టర్ అనుమతితో తదుపరి వేలం నిర్వహిస్తామని తెలిపారు. మున్సిపాలిటీ ఆదాయం తగ్గుతుందనే ఉద్దేశంతోనే వాయిదా వేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.